నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
15 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## పల్నాటి చరిత్రకు పూర్వ వైభవం తెస్తా

### శాసనమండలి, టిటిడి పాలక మండలి సభ్యులు జంగాలికృష్ణమూర్తి వెల్లడి






**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** దాచేపల్లి పల్నాటి చరిత్ర గురించి అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని శాసన మండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. గామాలపాడు లోని ఆయన నివాసంలో శనివారం మాట్లాడుతూ11వ శతాబ్దంలో ఆనాడు బ్రహ్మనాయుడు పలనాటి మొట్టమొదటి మహిళా మంత్రిని నాయకురాలు నాగమ్మ ఈ ఇద్దరి మధ్య జరిగిన పోరాటం ఆనాడు పలనాటి యుద్ధానికి దారి తీసిన పరిస్థితులు బ్రహ్మనాయుడు ఆ రోజుల్లో చాప కుడు సిద్ధాంతాన్ని తీసుకు వచ్చి ప్రజలకు

మిగతా 3వ పేజీలో



## రాష్ట్రపతి రాకపై సమీక్షించిన కలెక్టర్

### 17న ఎయిమ్స్ కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

డిసెంబర్ 17 వ తేదీన మంగళగిరి లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న భారత దేశ రాష్ట్రపతి గౌ. ద్రౌపది ముర్ము మరియు రాష్ట్ర గవర్నర్ గౌ.సయ్యద్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

మిగతా 3వ పేజీలో



## ఏపీలో ఎస్సీ మహిళలకు రుణాలు..!

- స్వయం సహాయక సంఘాలకు చేయూత
- ఎస్సీ మహిళకు రూ 1 లక్ష నుండి రూ.3 లక్షల రుణం
- మహిళల స్వయం ఉపాధికి పెద్ద పేట

మహిళా సంఘాలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోంది. ఎస్సీ మహిళలకు రు. లక్షల నుండి రూ. 3 లక్షల. వరకు రుణాలు అందజేయాలని భావిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ రుణాల ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు పేద మహిళలకు ప్రభుత్వం భరోసా ఇస్తోంది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం యోజన పథకాన్ని అనుసంధానం చేస్తారు. 40% రైతు ఇచ్చేలా రుణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. పుట్టగొడుగుల పెంపకం, కూరగాయలు, నర్సరీల సాగు వంటి స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత ఇస్తారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని ఎస్సీ మహిళలకు సబ్సిడీ రుణాలు అందిస్తుంది. మహిళల స్వయం ఉపాధి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయించి రుణాలు మంజూరు చేస్తోంది. ఉన్నతి పథకం కింద డీఆర్డీఏ, వెలుగు, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నారు. దీనికి తోడు కేంద్రం అమలు చేస్తున్న పీఎం అజయ్ పథకాన్ని అనుసంధానం చేసి 40 శాతం రాయితీ కూడా ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మహిళలో కోసం దరఖాస్తులు స్వీకరించి రుణాలు మంజూరు చేస్తున్నారు. ఆయా జిల్లాలను బట్టి మహిళలు వారి స్వయం ఉపాధి కింద చిన్న, చిన్న వ్యాపారలు చేసుకోవచ్చు. పుట్టగొడుగుల పెంపకం, కూరగాయల సాగు, నర్సరీ మొక్కలు, వానపాముల తయారీ, మినీ పౌల్ట్రీల ఏర్పాటు చేసుకుంటున్నారు. కిరాణా షాపులు, చెప్పుల దుకాణం, ఫ్యాన్సీ స్టోర్, ఐస్క్రీమ్ పార్లర్లు, జ్యూస్ సెంటర్లు, కూల్ డ్రింగ్క్స్, చీరలు గాజులు అమ్మకాలు, టిఫిన్ సెంటర్లు, పూల వ్యాపారం, చెరకు రసం, మొబైల్ యాక్సెసరీస్, బిపప్పు దినుసులు, సోడా సెంటర్లు ఇలా వారికి తగిన విధంగా ఈ రుణాలతో

మిగతా 3వ పేజీలో

## ఆరు నెలల్లోనే అద్భుతమైన ప్రగతి

- విజయవంతంగా దూసుకుపోతున్న ఎన్డీయే ప్రభుత్వం
- ప్రతిపక్ష నేతగా వైఫల్యం చెందిన జగన్
- మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ అస్తిత్వమే ప్రశ్నార్థకమయిన వేళ రాష్ట్ర భవిష్యత్తును కాచుకోవడమే లక్ష్యంగా విధ్వంస ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల, ఆకాంక్షల బరువును మోస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలు పాలనను పూర్తి చేసుకుంది. ఈ ఆరు నెలల్లోనే అద్భుతమైన ప్రగతి సాధించడంతో పాటు ఇది మంచి ప్రభుత్వమని ప్రజల నుంచి మన్ననలు పొందడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ శనివారం వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అధోగతి పాలైన ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధి బాట పట్టించడానికి ఆరునెలలుగా సీఎం నారా చంద్రబాబునాయుడు అలుపెరుగకుండా శ్రమిస్తున్నారని మోహనకృష్ణ కొనియాడారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడానికి, స్వర్ణాంధ్రప్రదేశ్ను ఆవిష్కరించడానికి సీఎం చంద్రబాబునాయుడు కాలంతో పోటీ పడుతున్నారని, గత ఐదేళ్ల పాలనలో దగా పడ్డ మధ్య తరగతి, అట్టడుగు ప్రజలు వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్య సాధన కోసం విలక్షణమైన ప్రజా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఖజానా దివాలా తీసివున్నా ఆరు నెలల్లోనే 400కు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి చంద్రన్న ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ప్రతిపక్ష నేతగా జగన్ వైఫల్యం చెందాడని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని, జగన్ కుంభకోణాలు నుండి ప్రజాదృష్టి మళ్ళించడానికే ప్రభుత్వంపై నిందలు

మిగతా 3వ పేజీలో



## పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను స్వాగతిస్తున్నాం : సీఎం చంద్రబాబు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎస్ఏఈఎల్, నార్వుండ్, ఎన్టీపీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులపై వారు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను స్వాగతిస్తున్నామన్నారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ఎస్ఏఈఎల్ అనుసరిస్తోన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించిందన్నారు. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి రైతుల ఆదాయాన్ని పెంచే ఈ తరహా ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడానికి పూర్తి సహకారం అందించే దిశగా తమ చర్చలు సాగాయని సీఎం అన్నారు. ఏపీలో ఎస్ఏఈఎల్ రెండు దశల్లో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పెట్టుబడులు పెట్టనుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అన్ని అనువైన పరిస్థితులపై చర్చించామన్నారు.

## నేడు పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం 9-00 గంటలకు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అతిథి గృహం ఎదురుగా ఉన్న వారి విగ్రహానికి కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజ, గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనమండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తారు.

## దూకుడుగా రాజధాని నిర్మాణాలు : మంత్రి నారాయణ

**గుంటూరు మేజర్ న్యూస్ :** అమరావతి: సీడ్ యాక్సెస్ రహదారినీ జాతీయ రహదారులతో అనుసంధానం చేసేలా పనులు చేయాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని పరిధిలోని రహదారులను జాతీయ రహదారికి అనుసంధానించే ప్రాంతాల్లో మంత్రి నారాయణ ఇవాళ(శనివారం) పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ...రాజధానిలో నిర్మాణాల కోసం ఇప్పటికే రూ. 21 వేల కోట్ల మేర పనులు చేపట్టేందుకు అనుమతి మంజూరైందని చెప్పారు. ఈ నెల 16 తేదీన మరో రూ.20 వేల కోట్ల మేర పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియజేసే అవకాశం ఉందన్నారు. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి సంబంధించి లీ కన్సల్టెన్సీకి డీపీఆర్ రూపకల్పనకు ఇచ్చామని చెప్పారు. ఎయిమ్స్‌కి అనుకుని ఉన్న కొండ పక్కనే ఈ -13 రహదారి, డీజీపీ కార్యాలయం పక్క నుంచి ఈ - 11 రహదారి వెళ్లేలా డిజైన్ చేస్తున్నామని వివరించారు. అతి తక్కువ భూ సేకరణ తో ఈ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. మొత్తంగా అమరావతి నుంచి 3 ట్రాంక్ రోడ్లు జాతీయ రహదారితో అనుసంధానం అవుతాయని మంత్రి నారాయణ తెలిపారు.

## జమిలి ఎన్నికలు ఆంధ్రాలో మాత్రం 2029 లోనే

**సీఎం చంద్రబాబు నాయుడు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికల గురించి చర్చలు జరుగుతున్నాయి. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానంలో ఈ ఎన్నికలకు ఇటీవల రామ్ నాథ్ కోవింద్ కమిటీ కూడా ఆమోదముద్ర తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల నాయకులు అన్ని పార్టీ అధినేతలు కూడా ఆమోదం తెలిపారు. అయితే ఈ ఎన్నికలపై శనివారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్నటువంటి చంద్రబాబు నాయుడు జమిలి ఎన్నికల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానానికి తాము ఇప్పటికి పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తున్నామని వెల్లడించారు. జమిలీ పై అవగాహనలేని వైసీపీ నేతలు.. తమ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. వైసీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయి. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. ఈ విధంగా దేశంలో జమిలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఆంధ్రాలో మాత్రం 2029 లోనే జరుగుతాయని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతీచోటా దీనిపై చర్చ జరగాలని చంద్రబాబు అన్నారు.

# టీచర్లపై యాప్‌ల భారం తగ్గించాం

- ఇతర విద్యేతర యాప్‌లను తొలగించేందుకు చర్యలు
- మంత్రి లోకేష్ స్పష్టం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి ప్రయోజనం చేకూరనుంది. మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘాలతో సుదీర్ఘంగా సమావేశమై పాఠశాల విద్యలో పలు కీలక అంశాలపై దాదాపు నాలుగు గంటల పాటు చర్చలు నిర్వహించారు. టీచర్లపై యాప్‌ల భారం తగ్గించామని, ఇంకా అమలులో ఉన్న ఇతర విద్యేతర యాప్‌లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. పరీక్షా ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు పోటీ పడాలని కోరారు. ఆంధ్రా మోడల్ విద్యావిధానం టీచర్ల సహకారంతోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పాఠశాల కూడా మూసివేయరాదని హామీ ఇచ్చారు.

**సంస్కరణలపై మంత్రి లోకేష్**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణలు అమలు చేయనున్నట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలో ఎక్కడైనా తప్పులు జరిగితే వాటిని సవరించేందుకు ప్రభుత్వం వెనుకాడదని వెల్లడించారు. జీవో-117 రద్దు తర్వాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వంద రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనను లక్ష్యంగా పెట్టుకుని సంస్కరణలు



తీసుకొచ్చామని, ఈ చర్యలు రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మారకుండా చేస్తాయని తెలిపారు.

**ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి**

మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకంలో ఉద్యోగాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని, తరగతి వారీగా టీచర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

**ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, ముఖ్యంగా ముస్లిం కుటుంబాల నుండి బడులు మానేస్తున్న వారి సంఖ్య అధికంగా ఉందని మంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్న పిల్లలు నాలుగైదు కిలోమీటర్ల దూరం నుంచి పాఠశాలలకు వెళ్లడం కష్టం కావడంతో, జీవో-117 రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని తెలిపారు.

**ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులు**

ఉపాధ్యాయ సంఘాల నేతలు మంత్రి నారా లోకేష్‌కు పలు వినతులు అందజేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్లకు లెక్చరర్లు లేదా డిప్యూటీ ఈవో స్థాయి వరకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆకస్మిక తనిఖీల్లో ఒక తప్పు జరిగినా తీవ్ర చర్యలు తీసుకోవడం తగ్గించాలని, వంద రోజుల ప్రణాళికలో ఆదివారాలు పని చేయించే విధానాన్ని రద్దు చేయాలని సూచించారు.

**మోడల్ స్కూల్స్‌కు రవాణా సదుపాయాలు**

నాలుగైదు గ్రామాలకు కలిపి ఏర్పాటు చేసే మోడల్ స్కూల్‌లకు రవాణా సదుపాయాలు కల్పించాలని, గ్రామీణ పాఠశాలల్లో తెలుగు మీడియం అమలు చేయాలని, పీఈటీల నియామకంపై దృష్టి సారించాలని కోరారు. అంతర జిల్లా బదిలీలపై కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ చర్చల ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# సమగ్రాభి వృద్ధి గల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే కూటమి లక్ష్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'రాష్ట్రంలోని కొన్ని గిరిజన గ్రామాల్లో సకాలంలో వైద్య సదుపాయం అందక, డోలీల్లో రోగులను, బాలింతలను తీసుకొచ్చే పరిస్థితి ఉండటం బాధాకరం. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో ఇలాంటి గ్రామాలు 2854 ఉన్నాయని అధికారులు చెప్పారు... అక్కడ రోడ్ల సదుపాయం, వైద్య సౌకర్యాల మెరుగుదలకు సుమారుగా రూ.3 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇంతటి కీలకమైన సమస్యను తీర్చడానికి ప్రభుత్వ ఖజానాలో తగినన్ని నిధులు లేవు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు, జగనన్న సర్వే రాళ్ళ పాతేందుకు రూ.1200 కోట్ల రూపాయలను దుబారా చేసింది. గత ప్రభుత్వం ఇష్టానుసారం ఖర్చు చేసిన నిధులే కనుక ఈ రోజు మన దగ్గర ఉంటే కనీసం 1400 గిరిజన గ్రామాలకు రోడ్ల సదుపాయం, వైద్య సదుపాయాలకు వీలుండేద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ముందు చూపుతో గిరిజన గ్రామాలకు మూడు దశల్లో రోడ్లు సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుంచి తిరిగి పుంజుకోవడానికి మనమంతా సమష్టిగా ముందుకు వెళ్లాలి... గత ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయి అధికారులు వీడాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏది అవసరమో గుర్తించి, రాష్ట్రానికి ఏది సముచితమో అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఐశ్వర్య, ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా 'స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్' ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు పవన్ కళ్యాణ్ విజన్ డాక్యుమెంటును ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ట్విన్ టవర్స్ వంటి అద్భుతమైన కట్టడాలను నిర్మించడం చాలా కష్టం.



వాటిని కూల్చివేసేందుకు తీవ్రవాదులకు నిమిషాలే పట్టింది. ఏ వ్యవస్థ అయినా, నిర్మాణాన్ని అయినా నిర్మించడం చాలా కష్టం. కూల్చేయడం తేలిక. గత ప్రభుత్వం కూల్చివేతలతో తన పాలనను మొదలుపెట్టి పూర్తిగా కూలిపోయింది. ప్రజలు చాలా బలవంతులు. అన్నీ నిశితంగా గమనిస్తుంటారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని వారు కళ్లారా చూశారు కాబట్టే 151 సీట్ల నుంచి 11 సీట్లకు వైసీపీని పరిమితం చేశారు.

**అధికారులు వారి బలం వారే తెలుసుకోవాలి**

నిన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ... 'హనుమంతుని శక్తి ఆయనకు తెలియదు. సీతమ్మ ని తీసుకురావడానికి వెళ్ళేప్పుడు సముద్రం దాటడానికి ముందుకు వెళ్ళమంటే, నాకు శక్తి లేదు అనగానే జాంబవంతుడు ఆయన బలాన్ని ఆయనకు తెలియజేస్తాడు. అప్పుడు ఆయన సముద్రాన్ని లంఘించగలిగాడు. అదే విధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు మీ శక్తిని మీరు తెలుసుకోవాలి' అన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టే కీలకమైన శక్తి ప్రభుత్వ కార్యనిర్వాహక యంత్రాంగం దగ్గర ఉంది. దానిని తెలుసుకొని పని చేస్తే మనందరం కలలుగనే కొత్త ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా సాధ్యం. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే దేనికి భయపడాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఒత్తిళ్ళకు, భయాలకు అతీతంగా పనిచేయండి. మీకు కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ఉంటుంది. మీరు చేసే పని ప్రజలకు మేలు చేసేది అయితే దానిని ప్రోత్సహించే బాధ్యత మేము తీసుకుంటాం.

**ముందు చూపుతో భవిష్యత్తును అంచనా వేయాలి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 1994 సమయంలో విజన్ 2020 అని చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే నేడు సైబరాబాద్ ప్రాంతంలో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారు. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ "స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్". ఏ రంగం ఎలా ముందుకు వెళ్లాలి? ఏ రంగానికి భవిష్యత్తులో ప్రాధాన్యం ఉంటుంది? ఆ రంగాల్లో మనం ఎలా ప్రగతి సాధించాలి అన్న పూర్తి విజన్ మనకున్నప్పుడే భవిష్యత్తు అందంగా మారుతుంది. అలాంటి గొప్ప భవిష్యత్తును ముందుగానే ఊహించగల దార్శనికులు చంద్రబాబు . రాబోయే కాలంలో యువతకు ఉద్యోగాలు ఉండాలి. 2047 నాటికి సాంకేతికతతో కూడిన వ్యవసాయం వస్తుంది. స్కిల్ డెవలప్మెంట్ పెరగాలి. నాణ్యమైన విద్య, వైద్యం అందరికి అందాలి అనే గొప్ప లక్ష్యాలతో ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు తీసుకుని ఈ డాక్యుమెంట్ రూపొందించారు. ఇది సాకారం చేసేందుకు క్షేత్ర స్థాయి నుంచి పైస్థాయి వరకు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు విజన్ చాలా గొప్పగా ఉంటుంది. దాని కోసం ఐకమత్యంగా మనమంతా కష్టపడితే భావితరాలకు గొప్ప భవిష్యత్తును అందించవచ్చు.

**రూల్ ఆఫ్ లా బలంగా ఉండాలి**

చాలా మంది పెట్టుబడుదారులు ఇతర దేశాలకు వెళ్లడానికి ప్రధాన కారణం అక్కడ రూల్ ఆఫ్ లా చాలా బలంగా ఉండటం. రూల్ ఆఫ్ లా అనేది బలంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే ప్రతీ ఒక్కరికి కూడా రూల్ ఆఫ్ లా సమానంగా ఉండాలి. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలు బలంగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి పెట్టుబడుదారులు తరలివస్తారు. అప్పుడు రాష్ట్రం కూడా అభివృద్ధి బాట పడుతుంది. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములే. స్వర్ణాంధ్ర విజన్ 2047 ఇది ప్రతీ ఒక్కరి సమగ్ర బాధ్యత. "ప్రతి ఒక్కరి జీవితంలో సంపద రావాలి. శక్తి రావాలి. సుస్థిరత రావాలి. సమగ్రాభివృద్ధి చెందాలి" ఇదే మన సంకల్పం. ఇది మహా సంకల్పంగా మారాలి.

# తాకట్టు లేకుండా రూ.2 లక్షల రుణం : రిజర్వ్ బ్యాంకు గుడ్ న్యూస్






**గుంటూరు, మేజర్ న్యూస్**
ఎలాంటి తాకట్టు లేకుండా రైతులకు అందించే రుణ సదుపాయాన్ని ఆర్‌బీఐ పెంచింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వ్యవసాయ అవసరాలకు, పంట సాగు కోసం ఎలాంటి తాకట్టు లేకుండా అందించే రుణ సదుపాయాన్ని పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రైతులు ఎలాంటి తనఖా లేకుండా రూ.1.6 లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు ఉండగా.. ఇటీవల దాన్ని రూ.2 లక్షలకు పెంచింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని తాజాగా స్పష్టంచేసింది. పంటల సాగుకు రైతులు పెడుతున్న ఖర్చులను, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్‌బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో కేవలం రూ.10 వేలే ఉంది. క్రమంగా దాన్ని పెంచుతూ వచ్చింది. తాజాగా దీన్ని రూ.2 లక్షలకు పెంచింది. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. సాధారణంగా భూ యజమానుల నుంచి ఎలాంటి పూచీకత్తు అడగకుండా బ్యాంకులు రుణాలు మంజూరుచేయాలి. అయితే క్షేత్రస్థాయిలో ఇది అమలుకావడం లేదు. దీంతో ప్రైవేటు వ్యాపారుల నుంచి అధిక వడ్డీతో రుణం తీసుకొని అప్పులపాలవుతున్నారు. అలాంటివారికి అండగా ఉండేందుకు రిజర్వ్ బ్యాంక్ ఈ సదుపాయం కల్పిస్తోంది.

**జొమాటోకు పోటీగా స్విగ్గీ కొత్త యాప్..** డైనింగ్, లైవ్ ఈవెంట్లు కోసం ప్రత్యేక అప్లికేషన్ వ్యవసాయ పెట్టుబడుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు రుణ సదుపాయాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వ్యవసాయ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ చర్య ద్వారా చిన్న, సన్నకారు రైతులైన 86 శాతం మందికి ప్రయోజనం చేకూరనుందని పేర్కొంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను వేగంగా అమలుచేయాలని, కొత్త రుణ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలని బ్యాంకులకు సూచించింది. వ్యవసాయ రంగంలో రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు, వారికి అవసరమైన ఆర్థిక సౌలభ్యాన్ని అందించేందుకు ఇదొక వ్యూహాత్మక చర్యగా అభివర్ణించింది.

# ధాన్యం కొనుగోళ్ల లెక్కలు ధాన్యం రండి

### వైసీపీ నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సవాల్

గుంటూరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి– 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

# అరు నెలల్లోనే అద్భుతమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నారని మోహనకృష్ణ మండిపడ్డారు. ఈ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం విజయాలు : అద్భుతంగా ఉన్నాయన్నారు. ఆ వివరాలను వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వం పింఛను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు 1వ తేదీనే ఇళ్ల వద్ద ఇవ్వడం జరుగుతోంది. ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదేళ్లల్లో రూ.1.60 లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు. ఇది దేశంలోనే రికార్డ్. గత జగన్ ప్రభుత్వం మొదటి 4 నెలల్లో పింఛన్లు రూ.250 పెంచడం తప్ప మరే ఇతర నవరత్న హామీలను అమలు చేయలేదన్నారు. 198 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతోంది. దీపం–2 కింద ఇప్పటికే 50 లక్షలకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్ల బుక్ చేసుకున్నారు. రూ.861 కోట్లతో రోడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభం. సంక్రాంతిలోగా రోడ్ల నిర్మాణం పూర్తి. చేస్తారని మన్నవ చెప్పారు. ఉచిత ఇసుక సరఫరా వల్ల 125 వృత్తులు, వ్యాపారాలకు చేయూత. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా. మద్యం మాఫియా ఆట కట్. ప్రజారాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.12 వేల కోట్లు కేంద్రం నిధులు సాధించారన్నారు. రూ.4,500 కోట్లతో 13 వేల పంచాయితీల్లో 30 వేల పనులు జరుగుతున్నాయి. సంక్రాంతి నాటికి పూర్తి..డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ 9 నియామకాలు, 6100 పోలీసు ఉద్యోగ నియామకాలకు చర్యలు. యాభైకి పైగా జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల రాకతో 4.60 లక్షలకు పైగా పెట్టుబడులు, తద్వారా 5 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు రానున్నాయి. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి భూబకాసురుల నుండి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రూపకల్పన. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, విపత్తు సాయం హెక్టారుకు రూ.10 వేల నుండి రూ.25 వేలకు పెంపు... 48 గంటల్లోనే ధాన్యం సేకరణ నిధులు రైతు ఖాతాల్లో జమ. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం. ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు. నియంత్రణకు 'ఈగల్' టీమ్ ఏర్పాటు. కర్నూలులో హైకోర్టు బెంచ్ స్థాపనకు అసెంబ్లీ తీర్మానం... కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడల్లో రూ.25 వేల కోట్లు పెట్టుబడులు, 75 వేల మందికి ఉపాధి కల్పనకు కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. విశాఖ రైల్వే జోన్కు 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయింపు. విశాఖ ఉక్కు పరిరక్షణ. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు. రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ప్రకాశం జిల్లాకు కేంద్రం నుండి ప్రత్యేక ప్యాకేజీ సాధన. బీసీ సంక్షేమానికి రూ.39 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు.ఎస్సీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు. ఎస్టీ సంక్షేమానికి రూ.7.5 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు. మైనారిటీ సంక్షేమానికి రూ.4 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని మన్నవ చెప్పారు.

## ఏపీలో ఎస్సీ మహిళలకు రుణాలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి పొందొచ్చు. పేపరు ప్లేట్లు, కొబ్బరి పీచు ఉత్పత్తులు, వాటర్ ప్లాంట్లు, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, కారం–పిండి మరలు, పచ్చళ్లు అప్పడాలు, దుస్తులు, బిస్కెట్లు, లెదర్ మ్యానుఫ్యాక్చరింగ్, చిక్కీలు, కార్పెంటర్, గార్మెంట్స్ ఇలాంటివి కూడా ఉన్నాయి. అంతేకాదు పలువురు మహిళలు ఆటోలు కొనుగోలు చేసుకుని ఉపాధి పొందుతున్నారు. ఈ పథకంలో ఆటో ఏర్పాటు చేసుకునే మహిళలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే.. ఎస్సీ కుటుంబానికి చెంది 60 ఏళ్లలోపు వయసు ఉండాలి. అలాగే కచ్చితంగా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉండి రుణం ఇచ్చేందుకు గ్రూపు సభ్యులు తీర్మానం చేయాల్సి ఉంటుంది. అంతేకాదు ఉన్నతి, స్త్రీనిధి రుణాల బకాయిలు ఉండకూడదు.. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాయితీ పొందిన వారికి ఈ పథకం వర్తించదు. ముఖ్యంగా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, యాసిడ్ దాడికి గురైన వారు, నిరుపేదలకు ఈ పథకంలో ప్రాధాన్యం ఉంటుంది. ఈ పథకం కోసం ఆసక్తి ఉన్న వారు మండల సమాఖ్య కార్యాలయాల్లో ఏపీఎంలను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద రుణం మంజూరు చేసి యూనిట్ ఏర్పాటు చేసిన తర్వాత నెల వారీ కిస్తీల విధానంలో చెల్లించాల్సి ఉంటుంది. రూ.లక్షకు 24 నెలల్లో.. అదే రూ.2 లక్షలు అయితే 36 నెలలు.. రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు 48 నెలల్లో చెల్లించాలి.

## పల్నాటి చరిత్రకు పూర్వ వైభవం తెస్తా

(మొదటి పేజీ తరువాయి)

కుల మత భేదం లేదని ఆయన నిరూపించారు. నాయకురాలు నాగమ్మ ఆనాడు దిట్ట గామాలపాడు గ్రామం లో ఉండేవారని ఆనాడు ఆమె నిర్మించిన శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆనవాళ్లు ఇంకా అక్కడ పదిలంగానే ఉన్నాయని అటువంటి చరిత్ర కలిగిన గామాలపాడు పల్నాటి చరిత్రను కాపాడి రామాయణం మహాభారతం లాగా పల్నాటి చరిత్రను కూడా పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. పల్నాటి చరిత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు సిపిఐ కళ్యాణ మండపంలో పల్నాటి నాయకురాలు నాగమ్మ శైవ దేవాలయ నూతన నిర్మాణం కోసం సమావేశం జరుగుతుందని కావున, పల్నాటి పౌరులమైన మనమందరము ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వాలని పల్నాటి పరిరక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. 2006 వ సంవత్సరంలో అప్పటి శాసనసభ్యులు జంగా కృష్ణమూర్తి పల్నాటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని పిడుగురాళ్ల దాచేపల్లి గురజాల పట్టణాలలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పల్నాటి ఆచరిత్ర ఇతర దేశాలకు కూడా విస్తరించేలా ఆయన పాటుపడ్డారని అదేవిధంగా పల్నాటి చరిత్రకు సంబంధించి గామాలపాడు లో శ్రీ చందమల్లేశ్వర స్వామి దేవస్థానం ఆనాడు నాయకురాలు నాగమ్మ హయాంలో నిర్మించారని ఆ రోజుల్లో ఆమె నాగిలేరులో పుణ్య స్థానం ఆచరించి గుడిలో పూజలు చేసేవారని చరిత్ర చెబుతుంది అటువంటి గొప్ప చరిత్ర కలిగిన ఆ గుడి నిర్మాణం జరిగి అదే విధంగా అక్కడ పల్నాటి చరిత్రకు సంబంధించి మ్యూజియం గోశాల వృద్ధులకు అనాధ ఆశ్రమం వేద పాఠశాల లాంటి కట్టడాలు చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి హాజరవుతారు. కావున పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా, అందరూ పాల్గొని పలనాటి చరిత్ర స్ఫూర్తిని నిలుపుదాం అని కమిటీ సభ్యులు అన్నారు ఈ నూతన కమిటీ లో పేర్లు ఇవ్వదలచిన వారు రేపు సమావేశానికి హాజరై వారి వారి అభిప్రాయాలను తెలియజేసి ఈ శైవ క్షేత్రం నిర్మాణానికి తోడ్పడగలరని అన్నారు

## రాష్ట్రపతి రాకపై సమీక్షించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఏర్పాట్లలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్, %×ాౡ% అధికారి ఆరిఫ్ హఫీజ్, అధికారులు కలిసి ఏఎస్ఎల్ నిర్వహించారు. రాష్ట్రపతి గారు ఎయిమ్స్ కు చేరుకునే ప్రవేశ ద్వారం నుండి వారు బస చేసే ప్రాంతం, అలాగే ఆడిటోరియం లో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమాల సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై పలు సూచనలు చేయడం జరిగింది. భారత రాష్ట్రపతి పాల్గొంటున్న స్నాతకోత్సవ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా, ప్రతిష్టాత్మకంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. ప్రధానంగా ఆడిటోరియం లో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆహూతులందరు ఉదయం 10.00 గంటల లోపు వారివారి సిట్లలో కూర్చునే విధంగా సంబంధిత ఎయిమ్స్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఫైర్ సేఫ్టీ వెహికల్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే వివిఐపీలు , అధికారులు మరియు ప్రముఖుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేసారు. కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రసు సిస్టమ్ , ఎల్ఈడి, లైవ్ టెలికాస్ట్ పరికరాలు ముందస్తుగానే అమర్చి వాటి కండిషన్లను సరిచూసుకోవాలన్నారు. ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమంలో అధికారులకు కేటాయించిన డ్యూటీలు సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 16వ బెటాలియన్ కమాండెంట్ మురళీ కృష్ణ, రైల్వే గుంతకల్ ఎస్‌పి రాహుల్ మీనా, గ్రే హౌండ్స్ ఎస్‌పి సునీల్ షారోన్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, డిఎంహెచ్ఓ డా కె.విజయ లక్ష్మీ, డీవీఓ పి.కోమలి పద్మ, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నటరాజ్, అడిషనల్ ప్రొఫెసర్ శంకరన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను పరామర్శించిన కోడెల శివరామ్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

రాష్ట్ర మంత్రివ కొల్లు రవీంద్ర సోదరులు కొల్లు వెంకటరమణ అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ మచిలీపట్నంలో వెళ్లి కొల్లు రవీంద్రకు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొల్లు వెంకటరమణ అకాల మరణం బాధాకరమని అన్నారు.

## ఘనంగా కన్నా కన్నా ఫణీంద్ర జన్మదిన వేడుకలు

**- కన్నా నాగరాజు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

మాజీ మంత్రి,సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు కన్నా ఫణీంద్ర పుట్టినరోజు సందర్భంగా కన్నా నాగరాజు ఆధ్వర్యంలో సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లో మోనిటర్ చూడటానికి ఉపయోగకరంగా ఉంటుందని 32 అంగుళాల కలర్ టీవీ బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తోట అంబికా, పగడాల విజయ, మల్లీశ్వరి, వలి ఉన్నారు. అనంతరం మొల్లమాంబ వృద్ధాశ్రమం,ఆదరణ వృద్ధాశ్రమంలలో అన్నదానం నిర్వహించారు.

## సోషల్ మీడియా సైకోల భరతం పట్టడానికి కొత్త చట్టం

**- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



సోషల్ మీడియా సైకోల భరతం పట్ట డానికి కొత్త చట్టాన్ని రూపొందించే దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షనీయ మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టే వారి భారతం పట్టవచ్చని తెలిపారు తమకు నచ్చని వారిపై ఇష్టారాజ్యంగా అసభ్య కర పోస్టులు పెడుతున్నారని దీనివలన అనేకమంది ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారికి ఈ చట్టం ద్వారా అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. ముందు చూపున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి అనేక పెట్టుబడులతో పాటు శరవేగంగా రాజధాని అభివృద్ధి చెందడానికి ప్రణాళికలు రూపొందించారు అన్నారు ఇటువంటి నాయకుని ఆధ్వర్యంలో పనిచేయటం తమకెంతో ఆనందం కలిగిస్తుందని తెలిపారు. అదే విధంగా సిఐడిఐటి రంగాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితంగా ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు న్యాయం జరుగుతుందని కత్తెర సురేష్ కుమార్ తెలిపారు.

# రేపటి నుండి ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం

- ఈ నెల 16 నుండి జనవరి 13వరకు జరిగే మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు
- త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు
- హాజరుకానున్న ప్రముఖులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన వైటీఆర్ ట్రస్ట్ చైర్మన్ యార్రాకుల తులసీరామ్ యాదవ్, లైలా గ్రూప్స్ చైర్మన్ గోకరాజు గంగరాజు తదితరులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి బైపాస్ రోడ్డు బాపూజీ విద్యాలయం ప్రాంగణంలో ఈ నెల16వ తేది నుండి జనవరి 13వ తేది వరకు నెల రోజుల పాటు ధన్మర్మాస వ్రత మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వైటీఆర్ ట్రస్ట్ చైర్మన్ యర్రాకుల తుఃలసీరామ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం బాపూజీ విద్యాలయం అవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో లైలా గ్రూప్స్ చైర్మన్ గోకరాజు గంగరాజు తో కలసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యఆశీస్సులతో అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలని సంకల్పంతో ధనుర్మాస వ్రత



మహోత్సవ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, గీతాలాపన, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతాయని, ఈ నెల 16వ తేది సాయంత్రం 4 గంటలకు పూజా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమౌతాయని అన్నారు. చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా తీర్థప్రసాదాలు అందచేస్తారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైలా గ్రూప్స్ చైర్మన్ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ నూతనంగా ఆవిర్భావించిన అమరావతి రాజధానిలో ధనుర్మాత మహోత్సవములు నిర్వహించటం సంతోషించదగ్గ విషయం అన్నారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని గంగరాజు తెలిపారు. నెల రోజుల పాటు జరిగే మహోత్సవంలో ప్రతి రోజు 15 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ , తీర్థ ప్రసాదాలు అందచేయటం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో క్రేన్ సంస్థ చైర్మన్ గ్రంధి కాంతారావు, జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సెక్రటరీ సదిమేల శ్రీకూర్మానాథ స్వామి, సీతానగరం జీయర్ ఆశ్రమ ప్రతినిధులు పురాణం వెంకటార్యులు, మధుసూధన చార్యులు, సధిమేల రఘనాధ్, రిటైర్డ్ డిఐజి వెంకటస్వామి, ధ్యాన మండలి ప్రతినిధులు ఆకురాతి శంకరరావు, లక్ష్మీ, వికాస మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయిని పట్టుకున్న దుగ్గిరాల పోలీసులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం 550 గ్రాముల గంజాయిని దుగ్గిరాల పోలీసులు పట్టుకున్నారు .దీనికి సంబంధించి న వివరాలను మంగళగిరి. సీఐ వై శ్రీనివాసరావు ఎస్ఐ వెంకటరవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశించడంతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు మేరకు గంజాయి విక్రయిదారులపై నీ గాపెట్టడం జరిగిందన్నారు .మండలంలోని చిలువూరు, దుగ్గిరాల గ్రామం. నాకు చెందిన 20 నుండి 25 సంవత్సరాల వయసు కలిగిన యువకులు గంజాయిని తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు . గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాల.నే. ధ్యేయం తో పనిచేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు . యువకులు చెడు వ్యసనాలకు బానిసపడి పాడేరు వంటి సుదూర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకువచ్చి విక్రయించడం జరుగుతుందన్నారు .దుగ్గిరాల మండలంలోని చిలువూరు దుగ్గిరాల పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తు న్నారన్న సమాచారంతో తమ సిబ్బంది అప్రమత్తమై మారువేషంలో వెళ్లి వారిని పట్టుకోవడం జరిగిందన్నారు .గంజాయిని విక్రయిస్తున్న. వారిలో దుగ్గిరాలకు చెందిన రావూరి హర్షవర్ధన్ ,చిలువూరు గ్రామం.నకు చెందిన బండ్లమూడి వినయ్, కనపర్తి కిరణ్ బాబులను




అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న 550 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు .పట్టుబడిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్న ట్లుగా సిఐవై శ్రీనివాసరావు తెలిపారు .గంజాయి మత్తులో ఉన్న యువకులు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో నిఘా పెడుతున్నామని గంజాయి విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే సమాచారాన్ని అందించాలని కోరారు .ఎవరైనా గంజాయిని విక్రయిస్తున్నట్లు. తె లిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ వై శ్రీనివాసరావు ఎస్సై వెంకట్ రవి తెలిపారు.

# ఎమ్మెల్యే గళ్ళ మాధవి పై వస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నాను

## ఇస్కాన్ ప్రతినిధి విలాస విగ్రహదాస్. వెల్లడి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని "హరే కృష్ణ గోకుల క్షేత్రం"లో శనివారం జరిగిన లక్ష్మీనరసింహస్వామి హోమానికి హాజరయ్యి, రాధాకృష్ణుల స్వామిని దర్శించుకొని అనంతరం భక్తులకు ఉచితంగా భగవద్గీతను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే, ఇస్కాన్ ప్రతినిధి విలాస విగ్రహ దాస్ లు మీడియా తో మాట్లాడుతూ...

గత గత రెండు రోజుల క్రితం కొంతమంది భక్తులు ఢిల్లీ నుండి వచ్చి భగవద్గీత పుస్తకాలను విక్రయిస్తున్నారు ఈ క్రమంలో కొంత సమన్వయ లోపం జరిగింది కొంత ఉత్సాహంతో బైకులో కారు ఆపి విక్రయిస్తున్నారని కూడా మా దృష్టికి వచ్చింది. అయితే ఎమ్మెల్యే భగవద్గీత చాలా పవిత్రమైనది. కాబట్టి దీనిని రోడ్డు మీద కాకుండా సముచిత స్థానంలో ఏర్పాటు చేసి విక్రయిస్తే బాగుంటుంది అని వారికి సూచించారు.కానీ వారు ఇతర రాష్ట్రవాసులు అందులో యువత కనుక ఉద్వేగానికి లోనయ్యి మేడం గారి ఆలోచన అర్థం చేసుకోలేకపోయారు. ఎమ్మెల్యే ఆది నుండి ఇస్కాన్కు ఎంతో అండగా నిలుస్తూ వస్తున్నారు. గీతా జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం వారు భగవద్గీత గీతా మకరందం అనే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తూ ఉంటారు ఇటువంటి వారు సనాతన ధర్మాన్ని అడ్డుకున్నారని ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము వారి మీద మాకు సంపూర్ణ నమ్మకం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి ఈ సంఘటనపై వివరిస్తూ నరసింహా స్వామి యజ్ఞంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పూర్ణాహుతి కార్యక్రమానికి ఇస్కాన్ వారు నన్ను ఆహ్వానించటం జరిగింది. భక్తులందరికీ భగవద్గీతలను అందించటం జరుగుతుంది. అనంతశేష గుడి నిర్మాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో కూడా పాల్గొన్నాను.ఈ సందర్భంగా కొన్ని విషయాలను ప్రజల ముందు ఉంచుతున్నాను. ఆ ఘటన జరిగిన రోజు నేను ట్రాఫిక్ సమస్యల మీద నియోజకవర్గ వ్యాప్తంగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి పర్యటించామన్నారు. .ఈ పర్యటనలో ట్రాఫిక్ కు ఇబ్బంది పెట్టే అనేక వర్గాల వారికి పలు సూచనలు చేశాను. ఈ దశలో ఇస్కాన్ భక్తులు ఎదురుపడి వాహనాలు ఆపి భగవద్గీతను విక్రయిస్తుండటంతో నేను వారిని "ఒక స్టాల్"ఏర్పాటు చేస్తాను ఈ స్టాల్లో విక్రయించుకోండి అని మాత్రమే సూచించానన్నారు. ఈ మొత్తాన్ని చూపించకుండా చివరి 30 సెకండ్ల వీడియో మాత్రమే చూపించటంలో ఉన్న దురుద్దేశం ఏమిటో నాకు అర్థం కావట్లేదు.నేను ఎక్కడ కూడా వీటిని అమ్మవద్దు అని చెప్పలేదు. ఇందులో హిందూ ధర్మాన్ని కించపరచటం, అడ్డుకోవటం లాంటి ఎలాంటి దురుద్దేశాలు లేవు.హిందూ ధర్మాన్ని ఆచరించే నా మీద ఇలాంటి వార్తలు రావటం బాధాకరం. జరిగిన విషయాలను ప్రజలు,భక్తులు సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

# సాగునీటి సంఘాల ఎన్నికలు

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

డిసె నెంబర్ 5 ఆకురాజుపల్లి మేజర్ పిడుగురాళ్ల 35వ సాగునీటి సంగం అధ్యక్షులుగా గోల్ల ఆదినారాయణ (తెలుగుదేశం), ఉపాధ్యక్షులు గా కామిశెట్టి అమర లింగేశ్వరరావు (జనసేన) ఎన్నికైయ్యారు. పది మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా శానం రామయ్య, అల్లూరి రోశయ్య, కాకర్ల సీతారామయ్య, మొక్కరాల నాగేశ్వరరావు, గుదే పూర్ణయ్య, యడవల్లి ప్రార్ధన, దాసరి కోటేశ్వరరావు, పూజల కృష్ణమూర్తి, వడ్డవల్లి శివగంగాధర్, నాగేంద్రం, వీరికి కూటమి తరపున శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, వడ్డవల్లి సాంబశివరావు, కొల్లి తిరుపతిరావు, చల్లగుండ్ల శ్రీను, కోరముట్ల ఆంజనేయులు, బడిగుంచల శివయ్య, మామిళ్ళ శివ, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రాలపాడులో సజావుగా నీటి సంఘం ఎన్నికలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని వజ్రాలపాడు నందు సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఇస్లావత్ లక్ష్మనాయక్ ఉపాధ్యక్షునిగా దేశావత్ కృష్ణ నాయక్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా దేశావత్ లక్ష్మీబాయి, దేశావత్ కృష్ణ నాయక్, రామావత్ రాములు నాయక్, రామావత్ మల్లు నాయక్, పాత్లావత్ హనుమాన్ నాయక్ , ఇస్లావత్ లక్ష్మనాయక్ లు ఎన్నికైనట్లుగా వెల్దుర్తి ఎం.పి.డి.ఓ ప్రసాదరావు తెలియజేశారు.

# పట్లవీడులో నీటి సంఘం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక.

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, పట్లవీడు గ్రామంలో నీటి సంఘం కమిటీ ఎన్నికలు పట్లవీడు ప్రైమరీ స్కూల్ నందు ప్రత్యేక అధికారైన అగ్రికల్చర్ ఏవో వై పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎలక్షన్స్ లో పట్లవీడు నీటి సంఘం అధ్యక్షునిగా జి.చిన్న వెంకటరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా జి విజయలక్ష్మి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా TC-1 జి లక్ష్మమ్మ,TC-2 బి నాగరాజు, TC- 4 షేక్ మెహ్రూన్, TC-5 ఉప్పలపాటి బ్రహ్మయ్య. లను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి : ఆర్టీసీ ఏడి

**తెనాలి, మేజర్ న్యూస్**



తెనాలి ఆర్టీసీ డిపోను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. అప్పల రాజు శనివారం సందర్శించారు. సిబ్బందిని అడిగి పలు విషయాలు తెలుసు కున్నారు. సమయ పాలన పై సిబ్బందితో చర్చించారు. దూరప్రాంతం వెళ్ళు బస్సులు తప్పనిసరిగా సమయపాలన పాటించా లని అందువలన మధ్యలో ఉండే పికప్ పాయింటులో కొద్దిసేపు ఆపుకొని వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తద్వారా రూట్లో ఉన్న పాసింజర్లను ఎక్కువమందిని ఎక్కించుకొనుటకు అవకాశం ఉంటుందని సూచించారు. సమయపాలన మాచోత్సవాలు నిరంతర ప్రక్రియ అని కావున అన్ని సర్వీసులు సమయపాలన పాటించాలని తెలియ చేశారు. అత్యధిక ఆదాయము తీసుకొచ్చిన ముగ్గురు కండక్టర్లకు ప్రశంసా పత్రములను,నగదు బహుమతిని అంద జేశారు. అదేవిధంగా గ్యారేజీ నుండి ఏసీ మెకానిక్ జోషి బాబు, అన్ కాల్ డ్రైవర్ అత్యధిక కెఎంపీఎల్ తీసుకువచ్చిన కె ఎస్ కృష్ణ ప్రశంసాపత్రముతో పాటు పారితోషకముతో సత్కరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సిబ్బంది డిపో మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఐ జయ ప్రసాద్ రావు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్,అభిరాం నాయక్, పలు యూనియన్ అసోసియేషన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి : శరత్ చౌదరి



**తెనాల, మేజర్ న్యూస్** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని విద్యాసభ్యసించాలని రోటరీ3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి సూచించారు. స్థానిక రావి సాంబయ్య మున్సిపల్ పాఠశాలలో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సంయు క్తంగా బి జి ఆర్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన సైకిల్ స్టాండ్ మరియు డైనింగ్ హాల్ ప్రారంభించారు. తెనాలి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ తెనాలి కార్యదర్శి దేవ యజనం మురళీకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలాలి తదితరులు ప్రసంగించారు. తొలుత రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది దాతలు రక్తాన్ని దానం చేశారు అనంతరం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటరీ ఆధ్వర్యంలో నిర్మించిన సైకిల్ షెడ్ మరియు డైనింగ్ హాల్ ని ప్రారంభించారు. తదనంతరం స్కూలు పూర్వ విద్యార్థి చుండూరు విజయానంద్ మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్లాది అర్జున్, జీవి నారాయణ, కొల్లి రాజేంద్రప్రసాద్, కాకుమాను ఉపేంద్ర, రొటేరియన్స్ గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళి, చేతన్ రాజు కొటారి, తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి మార్బుల్ గ్రానైట్, శానిటరీ షాప్ ప్రారంభోత్సవం




**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ VVNగార్డెన్స్ ఎదురుగా విజయలక్ష్మి మార్బుల్స్ గ్రానైట్స్ టైల్స్, శానిటరీకి సంబంధించి నూతన వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభం కానుంది. ఈ విషయమై ప్రొప్రైటర్ మాచర్ల నియోజకవర్గ ఏపీయాదబ్బుజె అధ్యక్షులు.. కొత్త మాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ నేడు జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ రావాలని ఆయన కోరారు. మాచర్ల పట్టణ గృహ నిర్మాణదారులు గతంలో మార్బుల్స్ టైల్స్ గ్రానైట్స్ మరియు శానిటరీకి సంబంధించి పెద్ద పెద్ద పట్టణాలను ఆశ్రయించవలసి వచ్చేదని ప్రస్తుతం మన షాపులోనే నూతన మోడల్స్ అన్నీ దొరికేలా వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నేడు జరగబోవు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యాగంటి మల్లికార్జునరావు(మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్), కేశవరెడ్డి (టీడిపి సీనియర్ నాయకులు), డాక్టర్ రామచంద్ర రెడ్డి (కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్), కూలిశెట్టి వెంకటేశ్వర్లు (బిజెపి నాయకులు), కొత్త మాసు బ్రహ్మారావు (వైసిపి నాయకులు) , నక్షత్రపు ప్రసాదరావు (జనసేన నాయకులు) పాల్గొననున్నారు.

## దుగ్గిరాల నీటి వినియోగదారుల
# సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** కృష్ణ పశ్చిమ డెల్టా దుగ్గిరాల ఏఈ పరిధిలోని ఎనిమిది నీటి వినియోగదారుల సంఘాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలలో సంఘ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎంపికైనారు. మండలంలో మొత్తం ఎనిమిది నీటి సంఘాలకు 12 మంది సభ్యులు చొప్పున 96 మంది టీసీ సభ్యులను ఎన్నుకున్నారు. సభ్యుల నుండి నుండి అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్ను కోవడం జరిగింది. మండల పరిధిలోని పేద కొండూరు, చిన్నపాలెం పేరు గలపూడి, దుగ్గిరాల ఈమని, తుమ్మపూడి నీటి వినియోగదారుల సంఘాలకు అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈనెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు అధికారులు తెలియ జేశారు. పేరుగుల పూడి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా గోగం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ముద్రబోయిన రామయ్య, దుగ్గిరాల సంఘ అధ్యక్షులుగా, గౌరనేని అనిల్, ఉపాధ్యక్షులుగా గాజులవర్తి మరియమ్మ ఈమని సంఘ అధ్యక్షులుగా గోగం వంశీకృష్ణ ఉపాధ్యక్షులుగా గండికోట నారాయణ, పెదకుండూరు అధ్యక్షులుగా పళ్లెం బాజీ బాబు, ఉపాధ్యక్షులుగా భీమిరెడ్డి శివ శంకర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ఈ నెల 17న డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్‌ను ఎన్నుకొనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఏకగ్రీవంగా ఎంపికైన అధ్యక్షులకు ధ్రువీకరణ పత్రాలను అధికారులు అందజేశారు.

# అరుదైన ఆపరేషన్ సక్సెస్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత అరుదైన ఫ్రెనిక్ నర్వ్ ట్యూమర్ – క్లిష్టమైన అరుదైన ఆపరేషన్ సక్సెస్ చేశారుడాక్టర్ వై కిరణ్ కుమార్ డాక్టర్ గోవింద నాయక్ బృందం క్లిష్టతరమైన ఆపరేషన్ డాక్టర్ల బృందం సహకారంతో పూర్తి చేశారు. వివరాలు కి వెళితే పేషంట్ పేరు మొహమ్మద్ యనమదల ఊరు నుంచి గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి జనరల్ డిపార్ట్మెంట్ కి తేది ఎడమవైపు మెడ దగ్గర కణితితో రావడం జరిగింది. జనరల్ సర్జరీ మూడవ యూనిట్ అసోసియేట్ ప్రొఫెసర్ గోవింద నాయక్ పరీక్షించి వివిధ పరీక్షలను చేసి అది "లింఫ్ నోడ్" కావచ్చు అని స్కానింగ్ కి పంపించారు. మెడ ఎడమ వైపున వచ్చిన గడ్డ అత్యంత అరుదైన నరం నుంచి వచ్చిన ట్యూమర్ గా గుర్తించారు ఈ కనితి వేగస్ నర్వ్ నుంచి వచ్చిందని గుర్తించి వేగస్ నర్వ్ నుంచి వచ్చిన "షానోమా"గా నిర్ణయించారు, సూది పరీక్ష మొదలగు పరీక్షలు కూడా చేసి దానిని ఆపరేషన్ ద్వారా తొలగించాలని నిర్ణయించారు. మత్తు డాక్టర్లు పోలయ్య గారు వారి బృంద సహకారంతో తేది ఆపరేషన్ చేశారు ఆపరేషన్ అత్యంత కష్టమైనది కాబట్టి సీనియర్ సర్జన్ అయినా ఎక్స్ సూపరింటెన్డెంటు డా.వై.కిరణ్ కుమార్‌తో ఆపరేషన్ చేయించారు. వేగస్ నర్వ్ అనేది కడుపులో ఉండే వివిధ అవయ వాలకు నర్వ్ సప్లై చేస్తుంది అత్యంత ప్రమాదకరమైన మేజర్ రక్త నాళాలైనర్ కేరో టిడ్ ఆర్టరీ , ఇంటర్నల్ జుగులర్ వెయిన్ కు వెనుక భాగాన ఉంటుంది ఈ వేగస్ నర్వ్ కి వచ్చిన కణితిని తొలగించటం అత్యంత క్లిష్టమైనది ప్రమాదముతో కూడుకున్నది ప్రాణగండం ఉండే ఆపరేషన్ గడ్డ తొలగించే టప్పుడు ఏమాత్రం కెరోటి ఆర్ట్రీ ఇంటర్నల్ జ్యువలరీ వెయిన్ దెబ్బ తినే అవకాశం ఉంది ఆపరేషన్ చేసే సమయంలో ఈ కణితి వేగస్ నర్వ్ నుంచి రాలేదని గుర్తించారు. ఈ కణితి వేగస్ నర్వ్ నుంచి కాకుండా ఇంకా వెనుక వైపు ఉన్న ఫ్రనిక్ నర్వ్ నుంచి బేస్ ఆఫ్ ది స్కల్ దగ్గర ఉన్న ఫ్రనిక్ నర్వ్ నుంచి వచ్చినట్టు గుర్తించారు. దీనిని ఆపరేషన్ సమయంలో ఫ్రోజన్ సెక్షన్‌కి పంపించి పెథలజీ డాక్టర్లు క్యాన్సర్‌గా మారలే దని గుర్తించి ఫెనిక్ నార్వ్ డామేజ్ కాకుండా గడ్డను పూర్తిగా తొలగించడం జరిగింది. ఫ్రేణిక్ నర్వ్ ఆపరేషన్ అప్పుడు దెబ్బతింటే ఛాతీకి కడుపుకి మధ్యలో వుండే డైయాఫ్రమ్ అనే కండరం దెబ్బతిని ఊపిరి తీసుకోవడం కష్టం అయ్యే అవకాశం ఉంది అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ దాదాపు 5 నుంచి 6 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. దీనిని పూర్తిగా ఎన్టీఆర్ వైద్య సేవ స్కీంలో ఉచితముగా చేయడం జరిగింది. ఈ యొక్క ఆపరేషన్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన ఆపరేషన్లు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం గొప్ప కారణం అని జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్ ని సూపరింటెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ అభినందించారు. ఈ కార్యక్రమం లో రమణ ssv సూపరింటెండెంట్, డాక్టర్ వై కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నా ఫణేంద్ర జన్మదిన వేడుకలు

**– నకరికల్లులో ఘనంగా నిర్వహించిన లాయర్ అలీ భాషా**



**నకరికల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లు గ్రామంలో సత్తనపల్లి నియోజక వర్గ యువనేత కన్నా ఫణీంద్ర జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ బొమ్మ వద్ద లాయర్ అలీ భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి తగ్గ తనయుడు సత్తనపల్లి నియోజకవర్గంలో కన్నా లక్ష్మీనారాయణ గెలుపు కోసం ప్రత్యేక పాత్ర వహించి భారీ మెజార్టీ రావడానికి కారకులు అయిన వ్యక్తి కన్న ఫనేంద్ర అని రానున్న రోజుల్లో ఆయన నాయకత్వం సత్తనపల్లి నియోజక వర్గంలో చాలా అవసరమని ఆయన జన్మదిన వేడుకలు ఈరోజు మేము జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో కన్న ఫణేంద్ర జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా మేము కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.

# అతివేగం ప్రమాదకరం

## దాచేపల్లి సిఐ భాస్కర్



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** దాచేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నడికూడి రైల్వే స్టేషన్ ఆటో యూనియన్‌తో శనివారం పోలీస్ ఇన్స్పెక్టర్ పి. భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ సౌందర్ రాజన్, ఎస్ఐ పాపారావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, అలాగే నిర్లక్ష్యంగా (రాష్ డ్రైవింగ్) వాహ నాలు నడపకూడదని అతివేగం ప్రమాదకరమని స్పష్టంగా అవగాహన కల్పించారు. అలాగే, అనుమానాస్పద వ్యక్తులు గమనించినట్లయితే, వెంటనే దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. అంతే కాకుండా, ఆటో డ్రైవర్లందరూ తమ వాహనాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ట్రాఫిక్ నియమా లను కచ్చితంగా పాటించాలని పోలీసు అధికారులు సూచిం చారు. ఈ కార్యక్రమం డ్రైవింగ్ నియమాలపై అవగాహన

# ఎమ్ ఎల్ ఏ నరేంద్ర కుమార్ ఉన్నత పదవులు అధిరోహించాలి

## రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం

**ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:** పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జీ. సింహాచలం అభిలషించారు. శనివారం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఉజ్వల హోమ్ లో కేక్ కట్ చేశారు. అక్కడి అనాథ పిల్లలకు భోజనం, ఫ్రూట్స్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నరేంద్ర కుమార్ జన్మదినం సంధర్బంగ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో నరేంద్ర కుమార్ ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం పరిక్షల




ఇన్చార్జి సమన్వయకర్త ఆచార్య డి. రామచంద్రన్ మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గం నుంచి అనేకసార్లు నరేంద్ర కుమార్ ను ప్రజలు గెలిపిస్తున్నారంటే కుల, మతాలకు అతీతంగా ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అంకిత భావం, నిస్వార్ధ సేవలే నిదర్శనం అన్నారు.

కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్ ఆచార్య వి .వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి సమన్వయకర్త డా. మందూరి వెంకటరమణ, టిడిపి మండల నాయకులు కొరటాల రవీంద్ర, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొర్రపాటి అభిషేక్, టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రాయవరపు హరీష్ , ఉదయ్, మనోజ్, జేఎమ్ జె హోమ్ నిర్వాహకురాలు సిస్టర్ రోజ్ లీనా తదితరులు పాల్గొన్నారు.

## నేర్చుకుని మంచిని అమలు చేసే వారికే ఉజ్వల భవిష్యత్ : చీఫ్ విప్ జీవీ



వినుకొండ, మేజర్ న్యూస్ : వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు నేర్చుకునే మంచిని ఇలా విని అలా వదిలివేయడం కాకుండా అర్థం చేసుకుని, అమ లు చేసే వారే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరతారని అన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చదువుకు విలువలు, ఆశయాలు, మంచి ప్రవర్తనను అలవరుచుకునే వారికి అద్భుతవిజయాలు వరిస్తాయన్నారు. వినుకొండలోని ఇంటర్ విద్యార్థులకు శనివారం గంగినేని ఫంక్షన్ హాల్‌లో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సినీనటుడు, ప్రముఖ స్ఫూర్తి వక్త కేవీ ప్రదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని విలువలు, వికాసం, నాయకత్వ లక్షణాలు గురించి అవగాహన కల్పించారు. మోటివేషనల్ స్పీకర్స్ రావులపల్లి పుల్లారావు, మొలకా గోవర్ధనుడు, గజవల్లి వెంకటసుబ్బయ్య అవగాహన కల్పించారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. రావులపల్లి పుల్లారావు రచించిన గెలుద్దాం పదా.. పుస్తకాన్ని ఆవిష్కరించారు. వివిధ కళాశాలల నుంచి 2 వేలమందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ వ్యక్తిత్వవికాసంలో ఆదిగురువులు అమ్మానాన్నలే అన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి అప్పులు, కష్టాలకు ఎదిరీది తాను గెలిచిన జీవితం పాఠాలు నేర్పింది కూడా అదే అని తెలిపారు. 15 రాష్ట్రాల్లో వ్యాపారాలు, 5వేల మంది ఉద్యోగులు ఉన్నా... జన్మభూమి రుణం తీర్చుకుందామని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. అక్కడ విద్యార్థుల్లో ఎంతోమంది తనకంటే ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుం టానంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. జీవితంలో ఎవరైనా మంచి చెబితే వినాలని, తన వరకు అయితే 100లో మంచిని వినడం, అర్థం చేసుకోవడానికి 1మార్కు, నేర్చుకున్నది, తెలుసుకుం ది అమలు చేయడానికి 99 మార్కులు వేస్తానంటూ స్ఫూర్తి పాఠాలు చెప్పారు. స్ఫూర్తివక్త కేవీ ప్రదీప్ మాట్లాడుతూ మనం ఏదైనా సాధించాలంటే, అది సాధించగలం, అలా అవ్వగలం అని నమ్మడమే ముందు కావాల్సిందన్నారు. చదువుతో నేర్చుకునే విజ్ఞానమే మనకు పెట్టుబడి అని గుర్తు పెట్టుకోవాలని, ప్రవర్తన, నైపుణ్యం, జ్ఞానం, స్థిరత్వం, లక్ష్యం, సంకల్పం, ప్రయత్నం ఇవే విజేతలను ముందుకు నడిపించే తారకమంత్రాలన్నారు. పరిస్థితులు, వ్యక్తులను బట్టి సర్దుబాట్లు చేసుకుంటూ లక్ష్యాలను వదిలి పెట్టకుండా రాణించాలని, నేనింతే అనే నిరాశ, నిస్పృహల్లో పట్టు వదిలేయకుండా పట్టుదలతో లక్ష్యం సాధించుకోవాలని సూచించారు. ప్రతికూలంగా ఆలోచించడం మానేయాలి. ఆశావహ దృక్పథం తో ఉండాలన్నారు. సోషల్‌మీడియాలో సమయం వృథా చేయడం కంటే లక్ష్యాలను, స్వప్నాలను ఛేదించే పనిలో ఉండాలన్నారు. మన మెదడే మనకున్న అత్యుత్తమ ఆయుధమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి కళాశాల డైరెక్టర్ ఎడవల్లి శ్రీదేవి, గీతాంజలి పాఠశాల డైరెక్టర్ కిషోర్, కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ బొడ్డపాటి లింగారావు, శివశక్తి ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం మేజర్ కాలువ నీటి సంఘం అధ్యక్షులుగా బండి కాంతారావు



దాచేపల్లి, మేజర్ న్యూస్: దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో రామాపురం మేజర్ కాలువ నీటి సంఘల అధ్యక్షులుగా టిడిపి తరఫున బండి కాంతారావు ఉపాధ్యక్షు లుగా గా జనసేన పార్టీ నుండి సంగా వీరాంజినేయులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియమితులైన అధ్యక్షులు బండి కాంతారావుకు గ్రామాలపాడు టిడిపి జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు.

**- ఇరుకుపాలెంలో 25 మద్యం సీసాల స్వాధీనం**

ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తొండపి ఇరుకుపాలెం గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడి చేశారు. శనివారం ఎక్సైజ్ సీఐ విజయకుమార్, ఎన్ఫోర్స్ డిపార్ట్మెంట్ గుంటూరు వారు తనిఖీలు నిర్వహించారు. తొండపిలో అనుమానిత ప్రాంతంలో తనిఖీశాయిగా మద్యం సీసాలను అర్థం కాలేదు. ఇరుకుపాలెం గ్రామంలో మద్యం గొలుసు దుకాణం నిర్వాహకుడు శంకర్రావు వద్ద నుండి 25 మద్యం లిక్కర్ బాటిల్లను ఎక్సైజ్ వారు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ : గుంటూరు బ్రాంచ్ కెనాల్ లో లాకుల వద్ద గుర్తుతెలియని మృతదేహం శని వారం లభ్యమయింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. గత నాలుగు, ఐదు రోజుల క్రితం మృతి చెంది ఉన్న 35 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉన్న పురుషుని మృతదేహం గుర్తించలేని విధంగా ఉంది. బిస్కెట్ రంగులో గీతల చొక్కా ఉంది..మృతదేహం కుళ్ళిపోయి ఉండటంతో వైద్యుణ్ణి పిలిపించి పోస్ట్ మార్టం చేయించారు. చాగంటివారిపాలెం విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై యు సోమేశ్వరరావు కేసు నమోదు చేసారు.

## మాచవరం మండలం నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం

మాచవరం ,మేజర్ న్యూస్

మాచవరం మండలంలోని ఆరు మేజర్, నాలుగు మైనర్ నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగిందని మాచవరం తాసిల్దార్ క్షమారాణి అన్నారు. 36 మేజర్ పిల్లుట్ల1 అధ్యక్షులు బి శివ నారాయణ, ఉపాధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, 38 మేజర్ మాచవరం 1 అధ్యక్షులు ఏ ఏడుకొండలు, ఉపాధ్యక్షులు జి. నాగేశ్వరావు, 39 మేజర్ మాచవరం 2 అధ్యక్షులు గుదే.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు షేక్ సుభాని, 40 మేజర్ పిల్లుట్ల 2 అధ్యక్షులు బి సత్యనారాయణ ఉపాధ్యక్షులు షేక్.ఎం సయ్యద్ జాను, 41 మేజర్ మోర్జంపాడు అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు వై రాంబాబు, 51 మేజర్ పిన్నెల్లి అధ్యక్షులు పి పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు ఈ కనకా రెడ్డి, 16 మైనర్ పిల్లుట్ల అధ్యక్షులు ఎన్ బాలాజీ నాయక్ ఉపాధ్యక్షులు ఎన్ మంత్రు నాయక్, 17 మైనర్ పిన్నెల్లి ట్యాంక్ అధ్యక్షులు సిహెచ్ పెదబాబు సుభాని ఉపాధ్యక్షులు ఇమాంబి, 18 రాళ్ల బాబు అధ్యక్షులు జి లాజరు, ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, 19 మైనర్ గ్రోయని ఆనకట్ట అధ్యక్షులు పి ఫకీరా, ఉపాధ్యక్షులు జి గౌస్య లు ఏకైకరంగా ఎన్నుకోవడం జరిగిందని తాసిల్దార్ క్షమారాణి తెలిపారు. ఈ ఎన్నికల అధికారులుగా ఎంపీడీవో కే శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరావు , మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ,ఆర్డబ్ల్యూఎస్ సురేష్, కే రవీంద్రారెడ్డి, 39 మేజర్ మాచవరం టు అధ్యక్షులు గుదే వెంకటేశ్వర్లు ను మాచవరం గ్రామ పార్టీ నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో టిడిపి మండల మాజీ కన్వీనర్ ఎడ్లపల్లి రామారావు, గురజాల నియోజకవర్గం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు కే. సవిరి బాబు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు పుసులూరి రామయ్య, మొక్కపాటి శ్రీనివాసరావు, ఆయా గ్రామాల్లో పిల్లోట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు, గుదే రామారావు, యామని రామారావు, పి నరసింహారావు, షేక్ చిన్న సైదా, షేక్ అస్సాన్వలి షేక్ మాబు వలి, చింతపల్లి నన్ని, కొల గాని శివ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు.

**- వైయస్సార్సీపి బహిష్కరించడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు**



ముప్పాళ్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తొమ్మిది సాగినీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వైయస్సార్సీపి ఈ ఎన్నికలను బహిష్కరించడంతో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండల పరిధిలో తొండపి 11 మైనర్ ఇరిగేషన్ చెరువు కమిటీ సంఘ అధ్యక్షులుగా చల్లా శ్రీనివాసరావు, 86 సంఘం అధ్యక్షులుగా ఆలపాటి వెంకటేశ్వర్లు, 89కి చల్లా వెంకట కోటయ్య, దమ్మాలపాడుకు యామిని నిమ్మారావు, ముప్పాళ్ళకు గోనుగుంట్ల చెంచయ్య, మాదల 91 గోగినేని కోటేశ్వరావు, 92 బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, గోళ్లపాడు కు చల్లా శేషయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మాదల 96 వ సంఘంలో అభ్యర్థులకు ఓట్లు సమానంగా రావటంతో అధ్యక్ష, ఉపాధ్యక్షుడు ఎన్నిక వాయిదా పడింది.

## ధూళిపాళ్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాల ఉత్పత్తిదారులు



**సరసరావుపేట, మేజర్ న్యూస్ :** శనివారం ఆంధ్రప్రదేశ్ పాల ఉత్తత్తిదారుల సహకార సంఘాల వేతన కార్యదర్శులు , వర్క్స్ యూనియన్ జనరల్ బాడి సమావేశం నరసరావుపేటలోని పాలశీతలీకరణ కేంద్రంలో జరిగింది. బ్రాంచ్ అధ్యక్షులు సాగి రామారావు అధ్యక్షత వహించారు. సంగం మిల్కు ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరసరావుపేట పాల శీతలికరణ మేనేజర్ కాట్ర నరేష్ , పాల సేకరణ కేంద్రంలో సిబ్బంది, వేతన కార్యదర్శులు , సిబ్బంది ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. . ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరి రమణయ్య ,రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సంగండెయిరి పరిధిలో ఉన్న అధ్యక్షులు, వేతన కార్యదర్శులు, ఇతర వర్కర్ల మరణ సహాయానికి రూ. 1,50. లక్షలు రిటైర్మెంట్ పథకము ద్వారా రూ. 1 లక్ష1,వయసు, సీనియార్టి ప్రాతిపదికన ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్న చేయుచున్న సంగం డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి, పాలకవర్గ సభ్యులకు అధ్యక్షులకు,డెయిరీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశములో నరసరావుపేట బ్రాంచ్ కార్యదర్శి అన్నపురెడ్డి సుబ్బారెడ్డి, కో ఆర్డినేటర్ ఎన్.వి. కిరణ్ , రూటు సూపర్వైజర్లు, డెయిరి సిబ్బంది, వేతన కార్యదర్శులు , ముండ వ నివాసరావు ఎం. శివారెడ్డి, గింజు వెళ్ళి వశవసంతరా కిలార్ సుధాకర్. అంపాటి పూర్ణ బాంధ్రి రాశీ కె. శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి

**గుంటూరు నగర కమిషనర్ ఆదేశం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడవు మేరకు, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ కృష్ణ నగర్, స్తంభాల గరువు, పట్టాభిపురం ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే రోడ్ల నిర్మాణం డ్రైన్ టు డ్రైన్ చేయాలని, డ్రైన్లను లెవల్ సరిగా ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల మీద నిర్మాణం చేసే కల్వర్ట్ ల వద్ద మురుగు పారుదల సక్రమంగా ఉండడంలేదని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అనంతరం డెబ్రిస్ ని తొలగించాలని, సచివాలయాల వారిగా ఎక్కడైనా రోడ్లు ప్యాచ్ వర్క్ చేయాలని గుర్తిస్తే ఎప్పటికప్పుడు చేపట్టాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు రోడ్లకు ఇరువైపులా డ్రైన్ నిర్మాణం చేయాలని, ఆక్రమణదారులకు నోటీసులు అందించి స్వచ్చందంగా తొలగించుకోవాలని తెలియచేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పట్టాభిపురం మెయిన్ రోడ్ నుండి డిఆర్ఎం ఆఫీస్ వరకు రోడ్, డ్రైన్, శ్యామలా నగర్ గేటు నుండి డిఆర్ఎం ఆఫీస్ వైపు డ్రైన్ నిర్మాణం కోసం ప్రజల నుండి పలు అర్జీలు అందుతున్నాయని, తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పట్టాభిపురంలోని మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించి, మరమత్తు పనులపై నివేదిక ఇవ్వాలని ఈఈని ఆదేశించారు. అనంతరం తుఫాన్ నగర్ రోడ్ లోని క్రైస్తవ శ్మశానవాటికను పరిశీలించి, నడక దారిని సిసి రోడ్ వేయాలని, బోరింగ్ పంప్ మరమత్తు చేయాలని, గేటు ఏర్పాటు చేసి, జంగిల్ క్లియర్ చేయాలని డిఈఈ ని ఆదేశించారు.

పర్యటనలో కార్పొరేటర్ ఈ.వరప్రసాద్, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిఈఈ మధుసూదన్, శ్రీనివాసరావు, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ బాలాజీ బాష, ఏఎంహెచ్ఓ ఆనంద కుమార్, టిపిఎస్ సత్యనారాయణ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పవన్ నాగబాబు రేర్ కాంబో !



**రాజ్యసభ టికెట్ వస్తుందని ఎదురుచూసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు అతి త్వరలో రాష్ట్ర మంత్రి పదవి దక్కబోతోంది. ఇవి ఊహాగానాలు కాదు. అక్షర సత్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ప్రకటించడంతో నాగబాబు మంత్రి కావటం లాంచనమే. ముందుగా మంత్రివర్గంలోకి తీసుకోవాలా? తర్వాత ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీ ఇవ్వాలా? ఎమ్మెల్సీ ని చేసి మంత్రి పదవి ఇస్తారా? అనే విషయంలో అతి త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంట ప్రతి విషయంలో నాగబాబు చేదోడు వాదోడుగా ఉంటూ తన సోదరుడికి చేయూతనిస్తూ వచ్చాడు గత ఆరు నెలల కింద జరిగిన. ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ నుంచి నాగబాబు పోటీ చేస్తాడని వార్తలు వచ్చాయి. చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో నాగబాబు తప్పుకున్నాడు. దీంతో ఆయన కు రాజ్యసభ ఇస్తారని ప్రచారం సాగింది. చివరికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో జనసేన నేతల్లో ఆనందం వ్యక్తమౌతోంది...**

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **క్యాబినెట్లో అన్నదమ్ములు పనిచేసిన దాఖలాలు లేవా**
- **రేర్ కాంబో ని చూడబోతున్నామా**

ఇద్దరు అన్నదమ్ములు ఒక మంత్రివర్గంలో పనిచేసిన సందర్భాలు అయితే ఎంత తరచి చూసినా లేనే లేవు అని అంటున్నారు. అవును. పొలిటికల్ హిస్టరీలో చూస్తే ఇది రేర్ కాంబో అనే చెప్పాలి. రెండు తెలుగు రాష్ట్రాలలో అయితే ఇప్పటిదాకా జరగని ముచ్చటగా కూడా చెప్పుకోవాలి. ఇద్దరు అన్నదమ్ములు ఒక మంత్రివర్గంలో పనిచేసిన సందర్భాలు అయితే ఎంత తరచి చూసినా లేనే లేవు అని అంటున్నారు.తన కేబినెట్ లో మంత్రిగా నాగబాబుని తీసుకుంటున్నట్లుగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించాక ఆ రేర్ కాంబోని ఏపీలో చూడబోతున్నామని అందరికీ అర్థం అయింది. దేశ రాజకీయాలు చూసినా తెలుగు నాట చూసినా ఒకే సమయంలో ఒకే కేబినెట్ లో మంత్రులుగా ఉన్న ఇద్దరు అన్నదమ్ముల కథ అయితే లేనే లేదు అని అంటున్నారు. జాతీయ స్థాయిలో చూస్తే పండిట్ నెహ్రూ తొలి ప్రధానిగా ఉండగా ఆయన కుమార్తె ఇందిరా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా మాత్రమే పనిచేసారు. ఇక ఆమె మంత్రివర్గంలో కూడా రాజీవ్ గాంధీకి చాన్స్ ఇవ్వలేదు. ఆయన కూడా ఎంపీగానే ఉన్నారు. అయితే కర్ణాటకలో మాత్రం 2018లో ఈ రేర్ కాంబో కుదిరింది అని అంటున్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉంటే ఆయన అన్నయ్య రేవణ్ణ మంత్రిగా అదే కేబినెట్ లో చేరారు. అయితే ఇద్దరూ మంత్రులుగా కాదు అని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సి ఉంది.

ఇక తెలంగాణాలో చూస్తే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. ఆయన బావ హరీష్ రావు మరో మంత్రిగా ఉన్నారు. దివంగత ఎన్టీఆర్ కేబినెట్ లో తోడల్లుళ్ళు వరసకు అన్నదమ్ములు అయిన చంద్రబాబు దగ్గుబాటి వెంకటేశ్వరరావు వేరు వేరు సందర్భాలలో మంత్రులు అయ్యారు తప్ప ఒకేసారి మంత్రి మండలిలో పనిచేసిన చరిత్ర అయితే లేదు. తమిళనాడులోనూ ఇలాంటి అరుదైన రాజకీయ సన్నివేశం అయితే జరగలేదు. కరుణానిధి సీఎం గా ఉంటే ఉప ముఖ్యమంత్రిగా స్టాలిన్ చేశారు. స్టాలిన్ సీఎం గా ఉంటే ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి పనిచేశారు. అంతే తప్ప అన్నదమ్ములు అయితే ఎక్కడా పని చేయలేదు. స్టాలిన్ అన్నయ్య అలిగిరి ఎంపీగా కేంద్ర రాజకీయాల్లో ఉంటూ వచ్చారు. ఇక ఏపీలో పవన్ తో పాటు నాగబాబు కూడా మంత్రిగా ఉండబోతున్నారు. ఇలా ఒకే సమయంలో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు అంటే అది కచ్చితంగా రేర్ కాంబో అనె అంటున్నారు. గతాన్ని ఎంత తరచి చూసినా లేదా వర్తమానంలో చూసినా ఒకేసారి ఇద్దరు అన్నదమ్ములు కేబినెట్ లో కలసి పనిచేయడంఅన్నది జరగలేదు. ఆ ఘనత మాత్రం అచ్చంగా పవన్ నాగబాబులకే దక్కబోతోంది అని చెప్పాలి. ఇంకో విశేషం ఎంటి అంటే ఇదే కేబినెట్ లో చంద్రబాబు లోకేష్ కలసి పనిచేస్తున్నారు. ఈ ఇద్దరూ తండ్రీ కొడుకులు. అంటే ఒక వైపు తండ్రీ కొడుకులు, మరో వైపు అన్న దమ్ములు రెండు కీలక కుటుంబాలకు చెందిన ముఖ్యులు అంతా కలసి మంత్రివర్గంలో ఉండడం కూడా రేర్ అనే చెప్పాలని అంటున్నారు దీని మీదనే మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ప్రభుత్వం అంటే మల్టీ స్టారర్ మూవీ అనుకుంటున్నారు అని ట్వీట్ చేశారు. ఎవరేమనుకున్నా ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి నచ్చిన వారిని మంత్రులుగా చేసుకునే అవకాశం అధికారం ప్రభుత్వ పెద్దలకు ఉంటుంది. అయితే ఈ రకమైన మంత్రివర్గ కూర్పునకు జనం ఎంతవరకూ మద్దతు ఇస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంది. అవినీతి బంధుప్రీతి అన్న ఈ రెండు జాఢ్యాలూ ప్రజాస్వామ్యానికి పట్టిన చీడలు అని అంతా అంటూంటారు. వీటిని పక్కన పెడితేనే ప్రజాస్వామ్య రథం సాఫీగా సాగుతుంది. కానీ వర్తమానంలో అవి అంతకంతకు పెరిగిపో తున్నాయి. అందువల్ల ఎవరూ ఏమీ చేసేది లేదు అనే అంటున్నారు. సో మొత్తానికి చూడాల్సింది ఏంటి అంటే ఏపీ కేబినెట్ లో ఇద్దరు అన్న దమ్ములు తండ్రీ కొడుకులతో సాగే ప్రభుత్వ రథం పనితీరుని మాత్రమే అని అంతా అంటున్నారు.

# అరుదైన లింఫ్‌నోడ్ ఆపరేషన్ సక్సెస్

- **ఫలించిన గుంటూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కృషి**
- **డాక్టర్లను అభినందించిన సూపర్డెంట్**

గుంటూరు ,వైద్యం మేజర్ న్యూస్ : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత అరుదైన ప్రెనిక్ నర్వ్ ట్యూమర్ – క్లిష్టమైన అరుదైన ఆపరేషన్ సక్సెస్ చేశారు. డాక్టర్ వై కిరణ్ కుమార్ డాక్టర్ గోవింద నాయక్ బృందం క్లిష్టతరమైన ఆపరేషన్ ని డాక్టర్ల బృందం సహకారంతో పూర్తి చేశారు. వైద్య బృందం వెల్లడించిన వివరాలు ఎలా ఉన్నాయి. యనమదల గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇటీవల గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో జాయిన్ అయ్యాడు. జనరల్ డిపార్ట్మెంట్లో ఆయనను చేర్చుకున్నారు. ఆయనకు ఎడమవైపు మెడ దగ్గర కణితి ఏర్పడింది. జనరల్ సర్జరీ మూడవ యూనిట్ అసోసియేట్ ప్రొఫెసర్ గోవింద నాయక్ పరీక్షించి వివిధ పరీక్షలను చేసి అది “లింఫ్ నోడ్” కావచ్చు అని స్కానింగ్ కి పంపించారు. మెడ ఎడమ వైపున వచ్చిన గడ్డ అత్యంత అరుదైన నరం నుంచి వచ్చిన ట్యూమర్ గా గుర్తించారు ఈ కనితి వేగస్ నర్వ్ నుంచి వచ్చిందని గుర్తించి వేగస్ నర్వ్ నుంచి వచ్చిన “షానోమా” గా నిర్ణయించారు , సూది పరీక్ష మొదలగు పరీక్షలు కూడా చేసి దానిని ఆపరేషన్ ద్వారా తొలగించాలని నిర్ణయించారు. మత్తు డాక్టర్లు పోలయ్య బృంద సహకారంతో ఆపరేషన్ చేశారు ఆపరేషన్ అత్యంత కష్టమైనందున సీనియర్ సర్జన్ అయిన జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెన్టెంటు వై.కిరణ్ కుమార్ తో ఆపరేషన్



చేయించారు. వేగస్ నర్వ్ అనేది కడుపులో ఉండే వివిధ అవయవాలకు నర్వ్ సప్లై చేస్తుంది, అత్యంత ప్రమాదకరమైన మేజర్ రక్త నాళా లైన లైనర్ కేరో టిడ్ ఆర్టరీ , ఇంటర్నల్ జుగులర్ వెయిన్ కు వెనుక భాగాన ఉంటుంది. ఈ వేగస్ నర్వ్ కి వచ్చిన కణితిని తొలగించటం అత్యంత క్లిష్టమైనది ప్రమాదముతో కూడుకున్నది ప్రాణగండం ఉండే ఆపరేషన్ గడ్డ తొలగించేటప్పుడు ఏమాత్రం కెరోటి ఆర్ ట్రీ ఇంటర్నల్ జ్యువలరీ వెయిన్ దెబ్బ తినే అవకాశం ఉంది. ఆపరేషన్ చేసే సమయంలో ఈ కణితి వేగస్ నర్వ్ నుంచి రాలేదని గుర్తించారు ఈ కణితి వేగస్ నర్వ్ నుంచి కాకుండా ఇంకా వెనుక వైపు ఉన్న ప్రనిక్ నర్వ్ నుంచి బేస్ ఆఫ్ ది స్కల్ దగ్గర ఉన్న ప్రనిక్ నర్వ్ నుంచి వచ్చినట్టు గుర్తించారు దీనిని ఆపరేషన్ సమయంలో ఫ్రోజన్ సెక్షన్ కి పంపించి పెథలజీ డాక్టర్లు క్యాన్సర్ గా మారలేదని గుర్తించి ఫెనిక్ నార్వ్ డామేజ్ కాకుండా గడ్డను పూర్తిగా తొలగించడం జరిగింది. ఫ్రేణిక్ నర్వ్ ఆపరేషన్ అప్పుడు దెబ్బతింటే ఛాతీ కి కడుపు కి మధ్యలో వుండే డైయాఫ్రమ్ అనే కండరం దెబ్బతిని ఊపిరి తీసుకోవడం కష్టం అయ్యే అవకాశం ఉంది. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ దాదాపురు. 5 నుంచి రూ. 6 లక్షల ఖర్చు అయ్యే అవకాశం ఉంది. దీనిని పూర్తిగా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవ స్కీం లో ఉచితంగా చేశారు. ఈ ఆపరేషన్ చేయటంపై గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన ఆపరేషన్లు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం గొప్పగా అభివర్ణించారు. ఈ సందర్భంగా జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్ ని సూపర్నెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో రమణ ఎస్ ఎస్ వి సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్ కుమార్ డాక్టర్ గోవింద నాయక్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ హేమిల డాక్టర్.పోలయ్య తదితరులు పాల్గొన్నారు